అసెంబ్లీ టు ఎర్రవల్లి

రణరంగం-2

- వెయ్యి డప్పులతో కెసిఆర్ ఫాంహౌస్ ముట్టడికి కాంగ్రెస్ దళిత సంఘాల యత్నం
- అడ్డుకోవడానికి తరలిన బిఆర్ఎస్ శ్రేణులు
- ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు
- పోలీస్ స్టేషన్లకు తరలింపు
- స్పీకర్‌పై బిఆర్ఎస్ ఎంఎల్‌సి తాతా మధు వ్యాఖ్యలతో మొదలైన రగడ
- బిఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీ ఆందోళనలతో ఎర్రవల్లి ఉద్రిక్తం
- కెసిఆర్, రేవంత్‌ల దిష్టిబొమ్మలు దహనం

మన తెలంగాణ/గజ్వేల్ జోన్/మర్కూక్: సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలో మంగళవారం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య పోటాపోటీగా సాగిన ఆందోళనలతో రాజకీయం రణరంగంగా మారింది. అసెంబ్లీ స్పీకర్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు సోమవారం చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రతిష్మాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ దళిత సంఘాలు కెసిఆర్‌కు నిరసనగా మంగళవారం ఎర్రవల్లి ఫామ్ హౌస్‌ను వెయ్యి డప్పులతో ముట్టడికి పిలుపునిచ్చాయి. దీంతో బిఆర్ఎస్ నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ ఆందోళనను గట్టిగా ప్రతిఘటించాలని తన శ్రేణులకు పిలుపు నిచ్చింది. అదే రోజు మర్కూక్ వద్ద రైతు దీక్ష పేరుతో బిఆర్ఎస్ ఆందోళన కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఒకే మండలంలో సమీప గ్రామాల్లో రెండు ఆందోళనలకు ఇరు పార్టీలు పిలుపు నివ్వడంతో అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. మంగళవారం ఉదయమే ఎర్రవల్లికి వచ్చే వివిధ మార్గాలను పోలీసులు తమ ఆధీనం లోకి తీసుకున్నారు. పలుచోట్ల చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. మర్కూక్, శివారు వెంకటాపూర్,ఎర్రవ ల్లి గ్రామాల నుంచి వాహనాలు, వ్యక్తులు రాకుండా ముందుగానే నిలిపివేశారు. కేవలం వరదరాజ్‌పూర్ మార్గం ద్వారా మాత్రమే ఎర్రవల్లి గ్రామం వైపు వెళ్లడానికి అనుమతించారు. రాజీవ్ రహదారిపై నుంచి ఎర్రవల్లి వరకు పలుచోట్ల పోలీసులను మోహరించారు. బిఆర్ఎస్ నాయకుల వాహనాలను ఎక్కడికక్కడ అడ్డుకుని వెనక్కి పంపించారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వద్ద భారీ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించడంతోపాటు గ్రామ శివారులో కూడా పెద్ద ఎత్తున పోలీసులను ఏర్పాటు చేశారు.అప్పటికే ఫామ్ హౌస్‌లో కొందరు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కెసిఆర్‌కు రక్షణగా ఉండిపోయారు. ఇదిలా ఉంటే ఉదయం నుంచే ఎర్రవల్లి సమీప గ్రామాలతోపాటు ఇతర ప్రాంతాల నుంచి అటుగా వస్తున్న బిఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. గజ్వేల్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి వంటేరు ప్రతాపరెడ్డి, ఎఎంసి మాజీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ తదితరులను జిల్లాలోని ఇతర ప్రాంతాలకు చెందిన పలువురిని ఎక్కడికక్కడ అరెస్టు చేసి సమీప పోలీసు స్టేషన్లకు తరలించారు.ఎర్రవల్లిలో వెయ్యి డప్పులతో ఫామ్ హౌస్‌ను ముట్టడించాలనే కృత నిశ్చయంతో కాంగ్రెస్ పెద్ద సంఖ్యలో జన సమీకరణ చేసి వరదరాజ్‌పూర్ మార్గంలో ఎర్రవల్లి సమీపంలోకి చేరుకున్నారు. కాంగ్రెస్ ఆందోళనను అడ్డుకుని తీరాలని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. వరదరాజ్‌పూర్ వద్ద సిఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రేవవత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అప్పటికే ఫామ్ హౌస్ వైపు వెళ్లి పోలీసులు అడ్డుకోవడంతో వెనుతిరిగి అటుగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్‌కు వ్యతిరేక నినాదాలు చేస్తూ మాజీ సిఎం కెసిఆర్ దిష్టబొమ్మను దహనం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. డిసిసి అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు డప్పులతోఎర్రవల్లి ఫామ్ హౌస్ మార్గంలోకి రావడంతో ఇరు పార్టీల మధ్య ఉద్రిక్తతకు దారితీసింది. తోపులాటతో నర్సారెడ్డి అస్వస్థతకు గురవడంతో అతడిని వెంటనే పోలీసులు ఆసుపత్రికి తరలించారు. దామర కుంట వద్ద కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలు పరస్పరం చెప్పులు ప్రదర్శించుకుంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడి నుంచి వెళ్లిపోవటంతో ఆందోళనకు తెరపడింది. గంటల తరబడి ఆందోళన అనంతరం కాంగ్రెస్ నాయకులకు పోలీసులు సర్దిచెప్పటంతో ఆందోళన విరమించారు.

టీ-షర్ట్‌లపై అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయి

- ఎమ్మెల్యే శంకర్ ఏమన్నారో తెలియదు..
- చిట్-చాట్‌లో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

మన తెలంగాణ/హైదరాబాద్:బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ధరించిన టీషర్ట్‌లపై అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నందుకే అసెంబ్లీలోకి రాకుండా పోలీసులు అరెస్టు చేశారని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఎమ్మెల్సీ తాత మధు వ్యాఖ్యలను ప్రతిపక్ష నేత కెసిఆర్ ఇప్పటి వరకు ఖండించలేదని ఆయన మంగళవారం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ అన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌నుద్దేశించి ఎమ్మెల్యే శంకర్ చేసిన వ్యాఖ్యల గురించి ప్రశ్నించగా, శంకర్ ఏమి మాట్లాడారో తనకు తెలియదంటూ ఆయన దాట వేశారు. దళితులకు కాంగ్రెస్‌లో అత్యున్నత పదవులు ఇచ్చాం అని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి భట్టి విక్రమార్కను ప్రతిపక్ష హోదా నుంచి తొలగించారని ఆయన అన్నారు.

ఎర్రవల్లి దారిలోనూ ఉద్రిక్తత

- కాంగ్రెస్ ముట్టడి విషయం తెలుసుకుని అసెంబ్లీ నుంచి ఫాంహౌస్‌కు బయలుదేరిన కెటిఆర్, హరీష్‌రావు
- బిఆర్ఎస్ ఎంఎల్ఎలను మార్గమధ్యంలో అడ్డుకున్న పోలీసులు
- కారుదిగి పాదయాత్రగా బయల్దేరిన నేతల అరెస్ట్, వేర్వేరు పోలీస్‌స్టేషన్లకు తరలింపు
- భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు
- బోయిన్‌పల్లి స్టేషన్ వద్ద ఇరువర్గాల మధ్య ఘర్షణ, ఉద్రిక్తత

మనతెలంగాణ/హైదరాబాద్/జవహర్‌నగర్/కంటోన్మెంట్ : శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బిఆర్ఎస్ ఎంఎల్‌సి తాతా మధు చేసిన వ్యాఖ్యల దుమారం ఎర్రవెల్లిలోని కెసిఆర్ ఫాంహౌస్ వద్ద దాడులు, ప్రతిదాడులకు దారితీసిం ది. ఈ సమాచారం అందుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎంఎల్‌ఎలు, నేతలు అ సెంబ్లీ సమావేశాల నుంచి నేరుగా ఎర్రవల్లి ఫాంహౌస్‌కు బయలుదేరారు. బొల్లారం వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. హకీంపేట వద్ద కెటిఆర్, హరీశ్‌రావును నిలిపివేశారు. దీంతో బిఆర్ఎస్ ఎంఎల్‌ఎలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. కెసిఆర్ నివాసంపైకి కాంగ్రెస్ శ్రేణులను తీసుకుపోవాలని సూ చనలు ఉన్నాయా అని పోలీసు లను కెటిఆర్ ప్రశ్నించారు. కెసిఆర్ ఇంటి వైపు ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకున్నా మని పోలీసు ఉన్నతాధికారులు ఆయనకు తెలిపారు. ఫామ్‌హౌస్ వద్ద వందల మంది బలగాలు ఉన్నాయని పోలీసులు చెప్పారు. అయితే ఎస్కార్ట్, రోప్ పార్టీలను ఇచ్చి తీసుకుపోతున్నారంటూ ఓ వీడియోను కెటిఆర్ పోలీసులకు చూపించారు. కాంగ్రెస్ వారిని కూడా అటువైపు వెళ్లకుండా పోలీసులు ఆపాలని సూచించారు. అయినప్పటికీ పోలీసులు అనుమతించకపోవడంతో కెటిఆర్, హరీశ్‌రావు బొల్లారం చౌరస్తా నుంచి ఎర్ర వల్లికి పాదయాత్రగా బయలుదేరారు. దీంతో వారిని అరెస్ట్ చేసి, కెటిఆర్‌ను బోయిన్‌పల్లి, హరీశ్‌రావును జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లకు త రలించారు. అక్కడకు బిఆర్ఎస్ పలువురు ఎంఎల్‌లు, కాంగ్రెస్ శ్రేణులు భారీగా త రలిరావడంతో బోయిన్‌పల్లి స్టేషన్ వద్ద ఇరు వర్గాలకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రాళ్లు రువ్వుకోవడంతో ఉద్రిక్తతలకు దారితీసింది. ఇరు పార్టీల కార్యకర్తలు తీవ్రస్థా యిలో నినాదాలు చేసుకుంటూ ఘర్షణకు దిగారు. ఆగ్రహం తో రగిలిపోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు పోలీస్ స్టే షన్ ముందే కుర్చీలు, రాళ్లతో పరస్పరం దాడి చేసుకున్నారు.

దళితులపై ప్రేమ నటిస్తున్నారు : కెటిఆర్

పోలీస్ స్టేషన్ వద్ద కెటిఆర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పై పోరాటం చేస్తుంటే బిఆర్ ఎస్ నేతలపై ప్రభుత్వం దా డులకు పాల్పడుతోందన్నారు. ప్రజా సమస్యలపై మాట్లా డుదామని అసెంబ్లీకి వెళితే తమపై దాడి చేయించడం, ఆడ్డబిడ్డలని చూ డకుండా అవ మానకరంగా ప్రవర్తించారని మండిపడ్డారు. కెసిఆర్ ఇంటిపై కాంగ్రెస్ వాళ్లు దాడులకు పాల్పడుతున్నా రని, వారికి పోలీసులే ఎస్కార్ట్‌గా వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్‌ను, మ మ్మల్ని తిట్టాలని అనిపిస్తే సభ పెట్టి ఇష్టానుసారంగా తిట్టాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఉ ద్దేశించి అన్నారు. దళితులపై ప్రేమ ఉన్నట్లు రేవంత్ రెడ్డి నటిస్తున్నారని.. నిజంగా వారి పై ప్రేమ ఉంటే దళిత, గిరిజన డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల ను గౌరవించే గుణం ఉన్నందునే సచివాలయానికి అంబేద్కర్ పేరు పె ట్టామని, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశామని, దళిత బంధు పథకం అమలుచే శామని వివరించారు.

షాద్‌నగర్ ఎంఎల్‌ఎపై చర్యలు తీసుకోవాలి : హరీశ్‌రావు

సిఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటెక్స్ అని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. జవహర్‌నగర్ స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ అధికారం చేపట్టి 1000 రోజులు గడుస్తున్నా హామీలు నెరవేర్చలేదని మండిపడ్డారు. అసెంబ్లీలో సమస్యలపై చర్చ జరగాలని మేమంతా ఉంటే రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడన్నారు. విద్యార్థు లు, నిరుద్యోగులు, రైతులు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, జాబ్ క్యాలెండర్ లేక విద్యార్థులు నిరుద్యోగులుగానే ఉన్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి ప్రతిసారి కెసిఆర్ సావును కోరుకుంటాడని, చివరకు ఎమ్మెల్యేల చేత కూడా అదే మాట్లాడిస్తున్నాడని మండిపడ్డారు. షాద్‌నగర్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

పోలీసు ఎస్కార్ట్‌తో ఫాంహౌస్‌పై దాడికి యత్నం

బిఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి

మన తెలంగాణ / హైదరాబాద్ : బిఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నా యకుడు కెసిఆర్‌పై దాడికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసు ఎస్కార్ట్ ఇచ్చి గూండాలు, రౌడీలను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు పంపించిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ దాడుల నుండి కెసిఆర్‌ను ఎలా కాపాడుకోవాలో తమకు తెలుసని ఆయనన్నారు. మంగళవారం శాసనసభ మీడియా పాయింట్ వద్ద ఎంఎల్‌ఎలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, గంగుల కమలాకర్, పాడి కౌషిక్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు తాము దేనికి భయపడేది లేదని స్పష్టం చేశారు. తమను అసెంబ్లీలోకి రాకుండా ఎందుకు అడ్డుకున్నారో ఇప్పటికీ స్పష్ట త లేదన్నారు. బిఆర్ఎస్ నేతలపై కావాలనే కేసులు బనాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా, ప్రభుత్వ విప్పులు అధికార పార్టీ ఎమ్మెల్యేలను ఎర్రవల్లి ఫాంహౌస్ వైపు డప్పులు కొట్టుకుంటూ వెళ్లమని పంపడంపై జగదీష్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కెసిఆర్‌ను అంతమొందించేందుకే వెళ్తున్నామని ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగానే వ్యాఖ్యలు చేశారని, ఆయనపై పోలీసులు వెంటనే సుమోటోగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ చావును కోరుతూ నిరసనలకు దిగిన వారిపై కేసులు ఎందుకు పెట్టడం లేదన్నారు.

శంకర్, వీరేశంపై చర్యలు తీసుకోవాలి : ప్రశాంత్‌రెడ్డి

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా ఎర్రవెల్లి కెసిఆర్ నివాసం పై దాడి చేయాలని చూస్తున్నారని బిఆర్ఎస్ నేత ప్రశాంత్ రెడ్డి అ న్నారు. రేవంత్ రెడ్డి మొగోడు అయితే కెసిఆర్ ను రాజకీయంగా ఎ దుర్కోవాలన్నారు. కెసిఆర్ చావును కోరుకుంటామని వీర్లపల్లి శంక ర్, వేముల వీరేశంపై డిజిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. కెసిఆర్ చావు గురించి మాట్లాడినందుకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ఇంటి దగ్గర వెయ్యి దప్పులతో దాడి చేస్తాం, ఆయన చావు కోరుకుంటాం అని శంకర్ అనడం, అది రేవంత్ రెడ్డి అన్నట్లేనని అన్నారు. సిఎంకు కెసిఆర్ చావు కోరుకునే నీచ స్థాయి ఎందుకని ప్రశ్నించారు. ఎంఎల్‌ఎ కెపి వివేకానంద మాట్లాడుతూ వెయ్యి రోజుల పాలన ఘోరంగా విఫలమైందని, అందుకే మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించా రు. తాతా మధు వాక్యాలు వెనక్కి తీసుకున్నా, క్షమాపణలు చెప్పినా, తనపై కేసు నమోదు చేశారని తెలిపారు.

అసెంబ్లీ సాక్షిగా సిఎం బూతుల మాట్లాడారు: కౌశిక్ రెడ్డి

అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి బూతుల మాట్లాడారని ఎంఎల్‌ఎ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయిం ట్ వద్ద ఆయన మాట్లాడుతూ సిఎంబడవే అని మాట్లాడారని, మహి ళా జర్నలిస్టులను బట్టలిప్పి కొడతా అని మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మందుల సామ్యూల్ కత్తులతో కోలాటం ఆ డుతామంటున్నాడన్నారు. దానం నాగేందర్ మాట్లాడిన భాష ఏంట ని ప్రశ్నించారు. వీరిపై చర్యలుండవా అని ప్రశ్నించారు. ఎథిక్స్ కమిటీని, ఎథిక్స్ లేని పార్టీ మారిన కడియం శ్రీహరి నేతృత్వంలో వేశారన్నారు. సబితా ఇంద్రారెడ్డి జుట్టుపట్టి లాగారని, సునీతా లక్ష్మారెడ్డి చీర లాగారని అలా చేసిన వారిపై చర్యలు ఉండవా? అన్నారు.

ఇది సర్కార్ కాదు.. సర్కస్: సంజయ్

ఇది సర్కార్ కాదు, సర్కస్ అని ప్రజలు అనుకుంటున్నారని బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ సంజయ్ కుమార్ అన్నారు.మొగవాళ్ళ చుట్టూ మహిళా పోలీసులను, ఆడవాళ్ళ చుట్టూ మొగ పోలీసులను పెడుతున్నారని, సిగ్గు శరం లేకుండా ముఖ్యమంత్రి ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. సిఎంకు సంస్కారం లేదని, డిసిపి సంస్కారం ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. అసెంబ్లీని కనీసం నెల రోజుల పాటు నడపాలని డిమాండ్ చేశారు.

ఫిలిప్పీన్స్‌కు మరింతగా బియ్యం ఎగుమతి

- వాణిజ్య విస్తరణకూ యోచన
- ఢిల్లీలో ఫిలిప్పీన్స్ కేబినెట్ సభ్యుడు ఫ్రాన్సిస్కోతో మంత్రి ఉత్తమ్ భేటీ
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు సమ్మతించిన ఫ్రాన్సిస్కో

మనతెలంగాణ/హైదరాబాద్: ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు, వాణిజ్యాన్ని పెంచాలని తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం న్యూఢిల్లీలో ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఆ దేశ క్యాబినెట్ సభ్యుడు ఫ్రాన్సిస్కో పి.టు లారెల్ జూనియర్‌తో సమావేశమయ్యారు.తెలంగాణ నుంచి బియ్యం ఎగుమతులను పెంచడంతో పాటు తెలంగాణ, ఫిలిప్పీన్స్ మధ్య వాణిజ్యాన్ని మరింత విస్తరించే అవకాశాలపై ఇరువురు నేతలు చర్చించారు. భారీ పరిమాణంలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయగల ఉత్పత్తి సామర్థ్యం, ఆధునిక రైస్ మిల్లింగ్ వ్యవస్థ, అవసరమైన అనుభవం తెలంగాణకు ఉన్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. తెలంగాణ నుంచి బియ్యం దిగుమతి చేసుకోవాలనే ప్రతిపాదనపై కార్యదర్శి లారెల్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ నుంచి మాంస ఉత్పత్తులు, నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయడంపైనా కార్యదర్శి లారెల్ ఆసక్తి వ్యక్తం చేశారు. దీనిని స్వాగతించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, విత్తనోత్పత్తి, ఆహార శుద్ధి, వ్యవసాయ అనుబంధ రంగాల్లో తెలంగాణకు బలమైన సామర్థ్యం ఉందన్నారు. ఎఅంతర్జాతీయ మార్కెట్లలో తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులకు అవకాశాలు కల్పించడం వల్ల రైతులు, రైస్ మిల్లర్లు, విత్తన కంపెనీలు, ఆహార శుద్ధి పరిశ్రమలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోని ఇతర వర్గాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని మంత్రి ఉత్తమ్ చెప్పారు.

'ఇందిరమ్మ టవర్స్' ధరావతు వాపస్

- చెల్లించిన అకౌంట్‌కే తిరిగి జమ
- హౌసింగ్ బోర్డు వైస్‌చైర్మన్ విపిగౌతమ్

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ పథకంలో గృహాల కేటాయింపు, ధరావతు వాపసు ప్రక్రియను తెలంగాణ హౌసింగ్ బోర్డు వేగవంతం చేసింది. ఇళ్ల కోసం లాటరీలో ఎంపిక కాని దరఖాస్తుదారులకు, వారు దరఖాస్తు సమయంలో చెల్లించిన రూ.10 వేల ధరావతు మొత్తాన్ని వారం రోజుల్లోగా తిరిగి చెల్లించనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ విపి గౌతం ఓ ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో ఏ బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు కట్ అయ్యాయో, ఎలాంటి అదనపు దరఖాస్తు లేకుండానే అదే ఖాతాలోకి ఈ మొత్తం ఆటోమేటిక్‌గా జమ అవుతుందని ఆయన వివరించారు. అయితే, మీసేవా కేంద్రాల్లో నగదు రూపంలో లేదా ఇతరుల అకౌంట్ల ద్వారా చెల్లింపులు చేసిన వారు మాత్రం సెప్టెంబర్ 10వ తేదీలోగా హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ సొంత బ్యాంకు వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో చెల్లింపు జరిగిన పాత ఖాతాలకే ఆ డబ్బులు బదిలీ అవుతాయన్నారు. మరోవైపు, ప్రతిపాదిత 7,340 ఇళ్ల కోసం లాటరీ ద్వారా ఎంపికైన సుమారు 10వేల మంది లబ్ధిదారుల వివరాలను అధికారులు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలిస్తున్నారని ఈ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అర్హులకు ఇళ్ల కేటాయింపు పత్రాలు జారీ చేస్తామన్నారు. లబ్ధిదారులు చెల్లించాల్సిన మిగతా మొత్తం, చెల్లింపు విధానం ఆ పత్రంలోనే స్పష్టంగా ఉంటాయని దరఖాస్తుదారులకు ఎప్పటికప్పుడు వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా అప్‌డేట్స్ వస్తాయని ఆయన తెలిపారు. వారు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వైస్ చైర్మన్ గౌతం తెలిపారు. సందేహాల నివృత్తికి 040 24603572 అనే కాల్ సెంటర్ నెంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. తొలిదశలో 16 నియోజకవర్గాల్లో గృహ కేటాయింపులు పూర్తి కాగా, ప్రస్తుతం హైదరాబాద్ పరిధిలోని చాంద్రాయణగుట్ట, ఎల్‌బినగర్, ముషీరాబాద్, గోషామహల్ నియోజకవర్గాల్లో దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందన్నారు. ఈ నాలుగు ప్రాంతాల ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 10వ తేదీని ఆఖరు గడువుగా నిర్ణయించినట్లు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ తెలిపారు.

ప్రజా సమస్యలు గాలికి వదిలి బూతులతో కాలయాపన

అసెంబ్లీ సమావేశాలపై సిపిఎం విమర్శ

మన తెలంగాణ/హైదరాబాద్: అసెంబ్లీ గేటు ముందు నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ మాజీ మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలను పోలీసులు నెట్టివేయడం, చీరలు లాగడం, మెడ పట్టి నెట్టడం, జుట్టు పట్టి లాగడం వంటి ఘటనలు అత్యంత హేయమైనవని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. దీన్ని ఖండించే నేపథ్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ తల్లిని ఉద్దేశించి సంస్కారహీన వ్యాఖ్యలు చేయడం మరింత బాధాకరమని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఇలా ప్రవర్తించిన అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ శాసనసభ్యులు, నాయకులందరూ రాష్ట్ర ప్రజానీకానికి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించకుండా అర్థవంతమైన చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇరు పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

equitas ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (పూర్వపు ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)
నమోదిత కార్యాలయం: నెం. 769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-II, అన్నా శాలై, చెన్నై, టి.ఎన్ -600 002.
ఫోన్ నెం. 044-42995000, 044-42995050.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

అనుబంధం 4-ఎ (రూల్ 8(6) నిబంధన చూడుము) - స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలకు, తనఖాదారులకు మరియు హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ ఛార్జ్ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనము చేసుకుని దిగువ తెలిపిన ఖాతాలలో బకాయిల రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలాగే" "అక్కడ ఏముందో అదే మరియు ఉన్నది ఉన్నట్లుగా" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు)/ సెక్యూర్డ్ ఆస్తులు, బకాయిలు రిజర్వు ధర/ ఇ-వేలం తేదీ & సమయం మరియు బిడ్ పెంపుదల మొత్తం దిగువ తెలుపబడినవి.

రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారుల పేరు & చిరునామా	తెలిసిన తాకట్టు రుణభారాలు ఏవైనా ఉంటే వాటితో స్థిరాస్తుల వివరణ	రిజర్వు ధర, బయానా ధర & బిడ్డు పెంపుదల ధర	ఇ-వేలం తేదీ మరియు సమయం	రుణము/ మొత్తం బకాయిలు
బొల్లం సుజాత యలమదుర్తి పాల్ సుందర్ (ఇద్దరి నివాసం ఇంటి నం. 11-1-9/3/2, సుభాష్‌నగర్, నిజామాబాద్, సుభాష్‌నగర్ (నిజామాబాద్)-హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ - 503002)	షెడ్యూల్: తెలంగాణ-503002 నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ మండలం ముబారక్ నగర్ శివారులో గల సర్వే నం 171/ఎ 171/ఎ2 171/బి 171/బి 171/ఇ 171/ఎం 172/బి 172/సి 172/డి కలిగిన భూమిలో భాగంగా ఉన్న ప్లాట్ నం 88 లోని జి పి ఎల్ పి నం 3/ 1989 ప్రకారం మొత్తం స్థలం విస్తీర్ణం 134.7చ గ లు లేదా 112.64 చ మీ లు గల ఖాళీ ప్లాట్ నం 88 (ఉత్తరం వైపు) భాగం యొక్క	Rs.1078000 / Rs.107800 / Rs.10,000	15.10.2026 From 11.00 AM to 12.30 PM	ఋణ ఖాతా నెం. ELPNZMBD0073666 క్రమము చేసిన బకాయి మొత్తం తేది 18.12.2025 నాటికి రూ. 9,91,706/- ప్లస్ తేది: 19.12.2025 నుండి తదుపరి వడ్డీతో సెటారి వాయిదాలు, ఛార్జీలు పెనాల్టీ ఖర్చులు మొ. వాటితో (26.08.2026 నాటికి రావల్సిన బకాయి మొత్తం : రూ. 11,22,401/-)

కొనుగోలు మరియు అమ్మకంపై విచారణలు మరియు వివరాల కొరకు సంప్రదించు నెం: గూడేల చైతన్య 7386341500.
కాబోయే కొనుగోలుదారు/ బిడ్డరు ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఖాతా నం. 200000807725 మరియు IFSC కోడ్ ESFB0001001, బ్యాంక్ గ్రేడియా, న్యూ నం. 18, బుల్లార్ రోడ్, టి. నగర్, చెన్నై-600117 వారి ఖాతాలో ఏదేని జాతీయ బ్యాంకు లేదా షెడ్యూల్ బ్యాంక్‌పై తీసిన NEFT/RTGS/DD ద్వారా బయానా (EMD) ను తేది: 14.10.2026న లేదా అంతకు ముందు చేయవలెను.
ఇ-వేలం అమ్మకం యొక్క సవివరమైన నిబంధన నిబంధనల కొరకు www.Equitasbank.com & https://www.bankeauctions.com లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.
తేది: 09.09.2026, ప్రదేశం: తెలంగాణ, అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

VISTAAR FINANCE Your Growth, Our Pride
విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నం. 59 & 60-23, 22వ క్రాస్, 29వ మెయిన్, బిటిఎం లేఅవుట్ స్టేజ్ 2, బెంగళూరు-560076. www.vistaarfinance.com

లాంఛనప్రాయ స్వాధీనత ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(ల)ను సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం దానిపై తదుపరి వడ్డీతో తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని దిగువ తెలిపిన తేదీన "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా" & "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన లాంఛనముగా స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

వినియోగదారుని సమాచారం

1. రుణం నం. - 0232SBML00679: డిమాండ్ నోటీసు తేది: 05.13.2026 : రుణగ్రహీత పేరు- శ్రీ/ శ్రీమతి షేక్ షోయబ్ అహ్మద్ సి/ఓ. షేక్ ముఖ్తర్ అహ్మద్ : సహ-రుణగ్రహీత పేరు- శ్రీ/ శ్రీమతి షేక్ ముఖ్తర్ అహ్మద్ సి/ఓ. షేక్ అమీర్ అహ్మద్, సబీనా బేగం సి/ఓ. బజాజ్: అహ్మద్. మొత్తం బకాయిలు: 05.06.2026 నాటికి రూ.20,34,930.32 స్వాధీనత తేది: 03.09.2026, ఆస్తి వివరణ : తెలంగాణ, నిజామాబాద్, నిజామాబాద్, నిజామాబాద్-503001, నిజామాబాద్, నిజామాబాద్, 2861/ఎ, 2861/బి & 2861/సి లో షేక్ ముఖ్తర్ అహ్మద్‌కు చెందిన ఆస్తి. పొరుగువారి ప్లాట్, 20'-0" వెడల్పు రోడ్డు, ప్లాట్ నం.: 31 పొరుగువారి ప్లాట్.

కావున ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఛార్జికి లోబడి ఉంటుంది. పైన పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు)కు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది ఏమనగా, వారు సంబంధిత మొత్తాన్ని తిరిగి చెల్లించాలి; లేనిపక్షంలో, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002'లోని రూల్స్ 8 మరియు 9 యొక్క నిబంధనల ప్రకారం, ఈ నోటీసుల ప్రచురణ తేదీ నుండి 30 రోజుల తర్వాత తాకట్టు పెట్టబడిన ఆస్తులు విక్రయించబడతాయి.
తేది: 09.09.2026 ప్రదేశం: హైదరాబాద్ విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సం/- అధీకృత అధికారి

Arcil అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
CIN: U65999MH2002PLC134884 Website: www.arcil.co.in
నమోదిత కార్యాలయం: ది రూబీ, 10వ అంతస్తు, 29 సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (పశ్చిమ), ముంబై - 400028, ఫోన్: + 91 2266581300

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 (54 ఆఫ్ 2002) (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 3తో చదవబడుతూ (సదరు రూల్స్)లోని సదరు చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తున్న అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు(లు) జారీచేసి, సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
పైన తెలిపిన రుణగ్రహీత/ హామీదారు(లు)/ తనఖాదారు(లు) సదరు బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన స్థిరాస్తిని దిగువ సంతకందారు "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన స్వాధీనం చేసుకోవడమైనదని ప్రత్యేకించి రుణగ్రహీతలు/ హామీదారు(లు)/ తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

1: రుణం నం.-0232SBML00442: అసలు రుణదాత, విస్తార : డిమాండ్ నోటీసు తేదీ : 16/03/2026 : ట్రస్ట్ పేరు - ఎయిర్‌సెల్-ట్రస్ట్-2026-024: రుణగ్రహీత పేరు - శ్రీ/శ్రీమతి అమృతాచారి రాఘవపురం డి: సహ-రుణగ్రహీత పేరు శ్రీ/శ్రీమతి సుధారాణి ధర్మారావుపేట: మొత్తం బకాయి 30/01/2026 నాటికి రూ. 9,16,698.45/-,
ఆస్తి వివరాలు : రిజిస్ట్రేషన్ పరిధి: కామారెడ్డి రిజిస్ట్రేషన్ జిల్లా కామారెడ్డి, సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా కామారెడ్డి, తెలంగాణ రాష్ట్రం-503111; కామారెడ్డి జిల్లా, మండలం, పట్టణం, ఎలిటీపూర్ గ్రామం లోగల సర్వే నం. 138/ఎ, మరియు జి.పి. ఎల్పీ నం. 11/83లో 1800.0 చ.అ.లు లేదా 200.0 చ.గ.లు లేదా 167.20 చ.మీ.లు), కొలతలు: ఉత్తరం నుండి దక్షిణం వరకు 60.0 అడుగులు మరియు తూర్పు నుండి పడమర వరకు 30.0 అడుగులు; యజమానులు: శ్రీ ధర్మారావుపేట అమృతాచారి తండ్రి రాందాస్ మరియు శ్రీమతి ధర్మారావుపేట సుధారాణి భర్త అమృతాచారి కి చెందిన తాకట్టు పెట్టిన ఖాళీ ప్లాట్ నం. 6 ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: 20.0' వెడల్పు రోడ్డు, దక్షిణం: కళాశాల భూమి; తూర్పు: ఎ. మురలి యొక్క ఖాళీ స్థలం; పడమర: ఖాళీ స్థలం నం. 5: స్వాధీన తేదీ:02-09-2026

చెల్లింపు మరియు / లేదా వసూలు చేయు తేదీ వరకు భరించిన అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలగు వాటితో వర్తింపు విధంగా తదుపరి వడ్డీతో. అయినప్పటికీ రుణగ్రహీత సదరు బకాయి మొత్తము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ARCIL యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులను పైన తెలిపిన తేదీలలో స్వాధీనం చేసుకొన్నారని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.
ప్రత్యేకంగా పైన తెలిపిన రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహారం జరుపరాదని మరియు సదరు ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులతో ఏవైనా వ్యవహారం జరిపితే పైన తెలిపిన సదరు మొత్తం దానిపై వడ్డీ మరియు ఖర్చులు అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్‌కు లోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
తేది: 09.09.2026 ప్రదేశము: నిజామాబాద్, అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ తరపున సం/- అధీకృత అధికారి (ట్రస్టీగా హోదాలో)